



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 20 అక్టోబర్ 2025

పేజీలు 8




# క్షత్రియుల సంక్షేమానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా..

◆ ఆంధ్రప్రదేశ్ ది క్షత్రియ ఫెడరేషన్ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా చమర్తి

◆ త్వరలోనే క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనానికి ఆతిథ్యం ఇస్తాం

◆ రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

2లో..






# తంబళ్లపల్లి టిడిపిలో సరైనోడు సురేంద్రుడు

- కష్టకాలంలో పార్టీ అభ్యున్నతికి విశేష కృషి
- 13 అక్రమ కేసులు పెట్టినా చెక్కుచెదరని విశ్వాసం
- సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో సత్సంబంధాలు
- ఇంచార్జి బాధ్యతలు అప్పగించాలని పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి





మదనపల్లె,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీలో సరైనోడుగా డాక్టర్ పి.సురేంద్ర యాదవ్ గుర్తింపు తెచ్చుకున్నారు. కష్టకాలంలో పార్టీ అభ్యున్నతికి కృషి చేయడం నైజం.పదవుల కోసం ఎంపర్లాడకుండా నిజాయితీగా పార్టీ బలోపేతానికి సేవ చేయడం ఆయన సిన్సియారిటీకి నిదర్శనం.తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తగా స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగి నేడు రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

మిగతా 2లో



# పరవళ్ళు తొక్కుతున్న పీలేరు నది



3లో..




## బొప్పాయి విత్తనాలను బ్లాక్‌లో అరికట్టాలి

# ప్రభుత్వమే సబ్సిడీతో సరఫరా చేయాలి

### -రైతు సంఘం, సిఐటియు డిమాండ్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** బొప్పాయి విత్తనాలను బ్లాక్లో అరికట్టి ప్రభుత్వ సబ్సిడీతో సరఫరా చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, జిల్లా నాయకులు పంది కాళ్ల మణి, ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రైల్వే కోడూరు రాజంపేట, పీలేరు మదనపల్లి ప్రాంతాల్లో బొప్పాయి రైతులు విస్తారంగా సాగు చేస్తారని, అక్టోబర్. నవంబర్లో, విత్తనాలు నర్సరీలో సాగు చేయడానికి, అందుబాటులో లేవని, మధ్య దళారులు, వ్యాపారస్తులు, నర్సరీలో, గతం కంటే రెట్టింపు ధరలో బ్లాక్ లో అమ్ముతున్నారు. లైసెన్స్ గలిగిన ఏజెన్సీలు ఎక్కడా లేవని, తైవాన్ రెడ్ లేడీ విత్తనాలు తైవాన్ నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉందని అక్కడ అందుబాటులో లేవని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నకిలీ విత్తనాలు సరఫరా చేసే అవకాశం ఉందని తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకొని అగ్రికల్చర్ ఆర్టికల్చర్ ద్వారా సబ్సిడీ విత్తనాలను మొలకలను ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తైవాన్ రెడ్ లేడీ 786 ఒక కిలో విత్తనాలు నాలుగు లక్షలు ఉండగా నేడు బ్లాకులో ఎనిమిది లక్షలకు అమ్ముతున్నారన్నారు. పది గ్రాములు ఎనిమిది వేలకు, అమ్ముతున్నారన్నారు, పది గ్రాముల కు అరవై మొలకలు కేజీ అరవై వేల మొలకలు ఉంటాయని అంచనా ఉందన్నారు. ఎకరాకు వెయ్యి మొలకలు పడతాయి అన్నారు. గతంలో నర్సరీలో నలభై రోజుల మొలక, 11 రూపాయలతో కొనుగోలు చేయగా నేడు ఇరవై రూపాయలకు పెంచాలి అని ఆలోచన ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యమైన విత్తనాల సరఫరా కావాలంటే కంపెనీల నుండి రసీదులు లేకుండా సాగు చేసి నర్సరీల పైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. సబ్సిడీ విత్తనాలు మొలకలు సరఫరా చేయడం కోసం ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## వైభవంగా అక్విన్ ఖాన్,అరిఫాల వివాహ వేడుక



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కర్ణాటక మైనార్టీ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ సమీప బంధువైన మహబూబ్ పాషా కుమారుడు అక్విన్ ఖాన్ వివాహం అరిఫాతో ఆదివారం బెంగళూరు నగరం,ఎలిమెంట్ మాల్ సమీపంలోని తనిసంద్ర మెయిన్ రోడ్డు,సీఎంఏ రాయల్ కన్వెన్షన్ హాల్ నందు అట్టహాసంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి నాయకులు అమరనాథ్,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయల్ గణిలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అమరనాథ్,రాయల్ గణిలు మాట్లాడుతూ కర్ణాటక మంత్రి మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు. ఈ వివాహానికి కర్ణాటక మంత్రులతోపాటు ప్రముఖ రాజకీయవేత్తలు హాజరుకావడంతో కన్వెన్షన్ హాల్ సందడి వాతావరణం నెలకొందన్నారు. అనంతరం మంత్రి జమీర్ అహ్మదుతోపాటు ఇతర ప్రముఖులతో కలిసి విందులో పాల్గొన్నారు.

## ధాత్రి ఆనంద నిలయంలో దీపావళి వేడుకలు

### - అక్షరధాత్రి టీచర్లకు క్రాకర్స్ పంపిణీ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ధాత్రి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆనంద నిలయంలో ఆదివారం దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా అక్షరధాత్రి స్టడీ సెంటర్స్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు హైదరాబాదుకు చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆనంద్ మెమోరియల్ ట్రస్ట్ వారు 10,000 రూపాయల ఆర్థిక సాయాన్ని క్రాకర్స్ కోసం అందించారు. స్టడీ సెంటర్లలోని టీచర్లకి క్రాకర్ బాక్సులను అందజేసి ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలతో సురక్షితంగా పటాకులను కాల్చాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కృషివికాస్ అధ్యక్షులు రమణచే దీపావళి.జాగ్రత్తలు అవగాహన కల్పించి, టపాకాయల బాక్సులు ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరధాత్రి టీచర్లకి అందజేశారు. అదేవిధంగా ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి,బృందం ఆనంద్ మెమోరియల్ ట్రస్ట్ మరియు స్ఫూర్తి ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# క్షత్రియుల సంక్షేమానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా,,



**రాజంపేట,మేజర్ న్యూస్:** క్షత్రియుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అతి త్వరలో క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనానికి ఆతిథ్యం ఇస్తామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గం శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ నందు జరిగిన ది క్షత్రియ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. అనంతరం ఆయనను క్షత్రియ ఫెడరేషన్ సభ్యులు చమర్తికి దుశాల్వా కప్పి క్షత్రియ కార్పొరేషన్ మేమెంటో వారికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజంపేటలో జరిగే ప్రతి క్షత్రియ సమావేశాన్ని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ శరత్ రాజు ముందుండి కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని, అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో క్షత్రియుల ఎదుగుదలకు రాజకీయాల్లో మరియు ఆర్థికంగా బలపడుతూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ కలసికట్టుగా నిలబడి రాష్ట్రస్థాయిలో మన హక్కులను సాధించుకోవాలని అలాగే ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో కోస్తా జిల్లాల్లో మన క్షత్రియ సోదరులు వేట కార్తీక వనభోజనాన్ని ఏర్పాటు చేసుకుంటారు అలాగే మనం రాయలసీమ జిల్లాల్లో ఈ సంవత్సరం రాజంపేట నియోజకవర్గం నందలూరు చెయ్యేరు నది పక్కన వెలసిన శివాలయం దగ్గర ఈ సంవత్సరం క్షత్రియ వనభోజనం ఘనంగా నిర్వహించాలను అనుకుంటున్నాం కావున క్షత్రియ సోదర సోదరీమణులు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పిల్లలు అందరూ కలసి రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్షత్రియ ఫెడరేషన్ చైర్మన్ సిహెచ్ వెంకటపతి రాజు, జనరల్ సెక్రటరీ డి.ఎస్.ఎన్ రాజు, అడ్వైజరి బోర్డు మెంబర్ జగన్నాథ రాజు, రామకృష్ణంరాజు, ఏపీ బిజెపి మహిళ మోర్చా అధ్యక్షురాలు నిషిత రాజు, ఫెడరేషన్ వైస్ చైర్మన్ శరత్ రాజు, రాయలసీమ క్షత్రియ వికాస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, సెక్రటరీ కోనేటి రవిరాజు సుబ్బరామరాజు, మరియు క్షత్రియ సోదరులు మహిళా మణులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లి టిడిపిలో సరైనోడు సురేంద్రుడు

(మొదటి పేజీ తరువాయి)

**తెలుగుదేశం పార్టీకి ప్రధాన బలంగా సురేంద్ర యాదవ్**



రాష్ట్ర రాజకీయాలలో తంబళ్లపల్లి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అక్కడ జరిగే శాసనసభ ఎన్నికలు ఆసక్తిని రేకిస్తాయి. వైసీపీ ఆవిర్భావం కాకముందు ప్రధాన పోటీ తెలుగుదేశం పార్టీ,కాంగ్రెస్ పార్టీల మధ్యే ఉండేది. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ మనగడ కష్టంగా మారింది. వైఎస్సార్సీపీ ఆవిర్భావంతో తంబళ్లపల్లిలో టిడిపి,వైసిపి మధ్య ప్రధాన పోటీ ఏర్పడింది. కురబలకోట మండలానికి చెందిన సురేంద్ర యాదవుకి నియోజక ౼వర్గమంతా మంచి సంబంధాలు ఉన్నాయి. అదిష్టానం టికెట్ ఎవరికి కేటాయించిన అభ్యర్థి గెలుపు కోసం నిర్విరామంగా పనిచేయడం పార్టీ పట్ల ఆయనకున్న విధేయతను తెలియజేస్తోంది. ముఖ్యంగా ఏవీ లక్ష్మీదేవమ్మ,ఏవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి,జి.శంకర్ యాదవ్,దాసరిపల్లె జయచంద్రా రెడ్డిల గెలుపు కోసం ఆయన విశేషంగా పనిచేశారు. సొంత పార్టీలో అంతర్గత విభేదాలను తొలగించేందుకు ఆయన కృషి అమోఘం.

**అక్రమ కేసులకు,ప్రలోభాలకు లొంగకుండా విధేయతను చాటిన నాయకుడు**

2019లో శాసనసభ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి ప్రభంజనం సృష్టిం చిన వేళ తంబళ్లపల్లెలో పెద్దిరెడ్డి ద్వారక౼నాథరెడ్డి ఆ పార్టీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అయితే పి.సురేంద్ర యాదవ్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు,వారి దౌర్జన్యా లు, అరాచకాలను ప్రజలకు తీసుకెళ్లడమే కాకుండా,తెలుగుదేశం పార్టీ కార్యక్రమా లను చురుగ్గా నిర్వహిస్తున్నారనే నెపంతో ఆయనపై 13 అక్రమ కేసులు బనాయించారు. అదేవిధంగా పార్టీ మారాలంటూ ప్రలోభపెట్టారు. ఆయన పనితీరును జీర్ణించుకోలేక ఎంతో ఖర్చుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు,బ్యానర్లను ధ్వంసం చేసి అనేక ఇబ్బందులకు గురి చేశారు. ముదివేడుక్రాస్ హైవే రోడ్ వద్ద అతని అనుభవంలో ఉన్న 5 ఎకరాలు దాదాపు 8 కోట్లు విలువ చేసే భూమిని ప్రభుత్వ హౌసింగ్ కాలనీకి పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి ఎమ్మెల్యేగా,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో విరాళంగా ఇవ్వడం,ముదివేడు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పక్కాఇళ్ల కోసం ఆయన పోరాటం సరికొత్త అధ్యాయం. సమస్యలపై పోరాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను ఆయన ప్రజల్లోకి తీసుకెళ్లిన తీరు అద్వితీయం. వీటన్నంటికి ఎదురొడ్డి నిలబడి అసలు సిసలైన తెలుగుదేశం వాదిగా ముద్రవేసుకున్నారు.



**వివిధ హోదాల్లో పార్టీకి విశేషమైన సేవలు**

తెలుగుదేశం పార్టీకి అత్యంత నమ్మకం, నిజాయితీగా పనిచేస్తున్న నాయకుల్లో సురేంద్ర యాదవ్ ఒకరు. దీంతో పార్టీ అధిష్టానం ముందుగా కురబలకోట మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. 8 సంవత్సరాల పాటు ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి మండలంలో పార్టీ బలోపేతానికి నిర్విరామకృషి చేశారు. ఆయన సమర్థతను గుర్తించి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించింది. గత నాలుగు సంవత్సరాలుగా ఆయన ఆ పదవిలో కొనసాగుతూ బీసీ విభాగానికి అన్ని తానై ముందుకు నడిపించాడు.

**పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంలో ఆయన పాత్ర క్రియాశీలకం**

వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్న సమయంలో ప్రజా వ్యతిరేక విధానాలపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం తలపెట్టిన బాదుడే - బాదుడు,ఇదేం కర్మ రాష్ట్రానికి,జయహో బిసి వంటి కార్యక్రమాలను ఎంతో చక్కగా నిర్వహించారు. ముఖ్యంగా జయహో బీసీ కార్యక్రమాన్ని నియోజకవర్గంతోపాటు రాజంపేట పార్లమెంట్ పరిధిలో దిగ్విజయంగా నిర్వహించారు. ఇందుకుగాను రెండు ప్రచార రథాలను ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను బీసీలకు తెలియజేశారు. ప్రతి మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా బీసీలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఆయన సఫలీకృతులయ్యారు. తద్వారా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఆయన తనదైన పాత్ర పోషించారనడంలో అతిశయోక్తి లేదు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను అధికంగా చేయించి పార్టీ అధిష్టానం నుండి ప్రశంసలు అందుకున్నారు.

**పార్టీ పెద్దలతో సత్సంబంధాలు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్,మంత్రి అచ్చెన్నాయుడు,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ,పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి,నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,అమరనాథ్ రెడ్డి,మరియు ఇతర మంత్రులు,పార్టీ ప్రముఖులతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వారికి చేరవేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. అన్నమయ్య జిల్లాలో తెలుగుదేశం పార్టీలో బలమైన బీసీ నేతగా గుర్తింపు తెచ్చుకున్న పి.సురేంద్ర యాదవ్‌కు తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగిస్తే సమర్థవంతంగా ముందుకు నడిపించగలరని ఆయన అనుచరులు,పార్టీ నాయకులు కోరుకుంటున్నారు. లేనియెడల ఏదైనా మంచి నామినేటెడ్ పదవి అప్పగించినా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తారని తెలియజేస్తున్నారు. ఇటీవల ఆయన పార్టీ అధ్యక్షుడుతోపాటు మంత్రులను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏదిఏమైప్పటికీ తెలుగుదేశం పార్టీకి సురేంద్ర యాదవ్ చేసిన సేవలకు ఎటువంటి ప్రతిఫలం లభిస్తుందో మరికొద్ది రోజుల్లో తెలిసే అవకాశం ఉంది.



## హజ్రత్ మగ్దూమ్ బాబా దర్గా ఉరుసుకు ఆహ్వానం

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని నందలూరు గ్రామ పంచాయతీ నందు వెలసిన శ్రీశ్రీశ్రీ హజ్రత్ మగ్దూమ్ బాబా దర్గా ఉరుసు సందర్భంగా రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ని కలసి గౌరవంగా ఆహ్వానించిన ఆస్థాన గురువులు హైదర్ సాహెబ్. ధార్మిక కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ చమర్తి జగన్ మోహన్ రాజు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు జె.సుబ్బయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంటా గోపి, పి. ప్రవీణ్ , మహబూబ్ బాషా, ఆజం, మాజీ అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి సయ్యద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ అందరికీ వెలుగులు నింపాలి

### -వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని, నియోజకవర్గ ప్రజలందరికీ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించి దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ప్రతి ఒక మనిషి తనలోని మూర్ఖత్వాన్ని అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలుగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ అందిస్తుందని ఆయన ఒక సందేశంలో సూచించారు. జీవితమంటేనే చీకటివెలుగుల సమాహారమని దీపావళి నేర్పే పాఠం ఇదేనని ఆయన తెలిపారు. ప్రతి ఇంటా ఆనందోత్సాహాలతో దీపాలు వెలగాలని వెలుగుల పండుగ దీపావళి అని తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని ధ్వజారెడ్డి ఆకాంక్షించారు. జీవితం కష్టసుఖాల కలబోత, చీకటి వెలుగుల విరిపూత కష్టాల్లోనూ సుఖాన్ని కలగనడం ఆశాజీవుల లక్షణమే అని ఆయన అన్నారు.ఇదే చిమ్మ చీకట్లను వెలిగించే దివ్య దీపావళి చెబుతున్న సందేశమని రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు.

## చలో డిఎంహెచ్ఓ ఆఫీస్ ముట్టడికి జయప్రదం చేయండి



**పీలేరు మేజర్ న్యూస్** :సభ్యసమాజం తలదించుకునేలా మైనర్ బాలికపై జరిగిన అమానవీయ దుర్ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం, బాధితురాలికి రక్షణ మరియు ఆర్థిక సహాయం కల్పించడం, పీలేరు మాధవి హాస్పిటల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా పీలేరులో ఇటీవల చోటుచేసుకున్న మైనర్ బాలికపై జరిగిన అమానవీయ దారుణ ఘటనపై మీ దృష్టికి తీసుకొస్తున్నాము. ఈ ఘటనలో మైనర్ బాలికను మోసం చేసి గర్భం రావడానికి కారణమైన వ్యక్తిపై, అదేవిధంగా ఆమెకు వైద్యం అందించిన పీలేరు పట్టణంలోని మాధవి హాస్పిటల్ డాక్టర్ మాధవిపై కూడా కంభంవారిపల్లి పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో అత్యంత విచారకరమైన అంశం ఏమిటంటే బిడ్డ పుట్టిన అనంతరం డాక్టర్ ఆ బిడ్డను పోలీసు లేదా ఐసిడిఎస్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా. డాక్టర్ నిర్ణయానుసారం ఇతర వ్యక్తులకు అప్పగించడం జరిగింది. ఇది చట్టాలను స్పష్టంగా ఉల్లంఘించే చర్య. మైనర్ బాలికకు జరిగిన సంఘటనపై ఐసిడిఎస్ అధికారులు హాస్పిటల్కి చేరుకుని విచారణ జరపగా, బిడ్డను చివరికి డాక్టర్ ఇతరులకు ఆ మేడం జరిగింది విద్యార్థి సంఘాలు మరియు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా చేస్తే ఆ బిడ్డని ఐసిడిఎస్ అధికారులకి అప్పగించడం జరిగింది. ఇలాంటి డాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేస్తుందని డిబిఎస్ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ తెలిపారు.

# బాణాసంచాల ధరల మోత.. పేదలకు వాత...





**పీలేరు మేజర్ న్యూస్ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణసంచా విక్రయదారులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విపరీతంగా ధరలను పెంచేశారు. కొనుగోలుదారులు అయిన పేదలు ధరల వాతను భరించలేకపోతున్నారు. దీపావళి పండుగ జాతీయ స్థాయిలో జరుపుకొనుచున్నారు. కోటీశ్వరుని నుండి కూలి చేసుకునే వాని వరకు తమ స్తోమతను బట్టి కొనుగోలు చేస్తుంటారు. పీలేరు కలకడ కె.వి పల్లి కలికిరి మండలాలలో 36 బాణాసంచా దుకాణాలు ఉన్నాయి . వీరందరూ తమిళనాడులోని శివకాశి నుండి 15 రోజులకు మునుపే టపాకాయలు కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకొచ్చి గోడౌన్లలో భద్రపరిచి ఆదివారం నుండి విక్రయాలు ప్రారంభించారు. శివకాశిలో తయారయ్యే బాణాసంచా పెద్ద బాక్సులో దాదాపు 70 రకాలు ఉంటాయి. ఫ్యామిలీ బాక్సులపై ధరల స్లిప్పును దుకాణం దారులే తగిలించుకుంటారు. శివకాశిలో 100 రూపాయలకు కొనుగోలు చేసిన వాటిని వెయ్యి రూపాయలకు అమ్ముతున్నారు. విక్రయాలపై ధరలు నియంత్రణ లేదు. కొనుగోలుదారునికి రసీదు ఇవ్వడం లేదు. పేదవారు మాత్రం తమ శక్తిని బట్టి కొనుగోలు చేస్తుంటారు. గ్రామాలలోని కూలీలు ఈ పండుగను జరుపుకొనుటకు పెద్దగా ఆసక్తి చూపటం లేదు. నాలుగు మండలాలలోని మారుమూల ప్రాంతాలలో ఎలాంటి అనుమతులు లేకుండా వారు నేరుగా శివకాశికి వెళ్లి టపాకాయలు తీసుకువచ్చి ఇంకలా అధిక ధరలకు అమ్ముతున్నారు. ధరల మోతను భరించలేక ఉద్యోగస్తులు ధనికులు తమిళనాడు సరిహద్దులోని రాయవేలూరు తిరుత్తని ప్రాంతాలకు వెళ్లి తక్కువ ధరకు తీసుకొని వస్తున్నారు. అధిక ధరలపై అధికారులు నోరు మెదపడం లేదు. ఐదు వేల రూపాయలకు బాణాసంచా కొనుగోలు చేస్తే మా కుటుంబ సభ్యులందరూ సంతోషంగా కాల్చుకుంటారని వీరు పట్టించుకోవడం లేదు.

# పరవళ్ళు తొక్కుతున్న పీలేరు నది





**కెవి పల్లి మేజర్ న్యూస్:** పీలేరులోని పింఛానది శనివారం సాయంత్రం కురిసిన కుండపోత వర్షానికి పరవళ్ళు తొక్కుతూ పారుతున్నది. ఈ నది పుంగనూరు నియోజకవర్గంలోని మండలం సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి ప్రాంతంలో ఉన్న ఎత్తయిన కొండలలో కురిసిన భారీ వర్షాలకు అక్కడినుండి సదుం ద్వారా పీలే రు కె.వి పల్లి మండలం లోని వగళ్ల మారెళ్ళ గ్రామాల ద్వారా పింఛ ప్రాజెక్టుకు నీరు చేరుతున్నాయి. అంతేకాక యర్రా వారి మండలంలోనితలకోనలో పడే వర్షాలకు ఉస్తి కాయల పెంట ఎలమంద గ్రామాల ద్వారా నీరు పెంచే ప్రాజెక్టుకు చేరుతున్నాయి. రెండు నెలల మునుపే ఫించా ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో అధికారులు ఎడమ కాలువలోని గేట్లను ఎత్తివేశారు. పించా నది నీరు రాయచోటి నియోజకవర్గం లోని ఉలవపాడు రాయవరం సుండుపల్లి మీదుగా కడప జిల్లాకు పోతుంటాయి. పించ ప్రాజెక్ట్ మాత్రం కె.వి పల్లి మండలంలోని జిల్లెల్ల మంద పంచాయతీలో ఉన్నది. నీటి నిల్వ అంతయు ఈ ప్రాంతంలోనే ఉన్నది. పంటలు మాత్రం రాయచోటి నియోజకవర్గం వాసులు పండించుకొనుచున్నారు. చేపల పెంపకం కూడా ఆ ప్రాంతవాసులే పెంచుతూ అమ్ముకొనుచున్నారు ఈ ప్రాజెక్టు మాత్రం అద్దె గర్భంల ఉన్నది. కెవిపల్లి మండలం వాసులకు ఎలాంటి ఉపయోగం లేదు. లేదన్న విషయాన్ని పీలేరు శాసనసభ్యులు గమనించాల్సి ఉంది.



# దీపావళికి కొండెక్కిన పొట్టేళ్ల మేకపోతుల ధరలు

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పీలేరులో ప్రతి ఆదివారం మార్కెట్ కమిటీ ఆవరణంలో పొట్టేళ్ల, మేకపోతుల, గొర్రెల మేకల సంత జరుగుతుంది. అన్నమయ్య జిల్లాలో జరిగే సంతలలో పీలేరు సంత అతిపెద్దది. నియోజకవర్గంలోని రైతులు ఇక్కడికి తెచ్చి వీటిని తెచ్చి అమ్ముతుంటారు. జీవాల కొనుగోలుకై తమిళనాడు రాష్ట్రంలోని వేలూరు అరకోణం ప్రాంతాలవాసులే కాకుండా అనంతపురం కడప తిరుపతి మదనపల్లి జిల్లాల వారు కూడా వచ్చి కొనుగోలు చేసి వాహనాలలో తీసుకొని పోతుంటారు. శనివారం దీపావళి పండుగ ఉండడంతో వీటి ధరలు ఆకాశాన్ని అంటాయి. 20 కిలోల ఉన్న మేకపోతు కానీ పొట్టెండ్లు కానీ 25వేల రూపాయలకు అమ్ముతుంటారు. అమ్మకం దారులు తక్కువ జీవాలు తీసుకుని వస్తే కొనుగోలుదారులు ఎక్కువమంది వస్తే ధరలు మరి విపరీతంగా ఉంటాయి. దీపావళి నాడు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి బాణసంచా కాల్చిన తర్వాత ప్రీతితో సంతోషంతో కుటుంబంలోని వారు మాంసాన్ని తింటారు. కోడి మాంసం కిలో 200 ఉంటే పొట్టెండ్ల మాంసం కిలో మాంసం వేయి రూపాయలు పలుకుతున్నది. ఉద్యోగస్తులు ధనవంతులు రాజకీయ నాయకులు ధరలను లెక్క చేయకుండా కొనుగోలు చేస్తుంటారు. పీలేరు వారపు సంతలో సుమారు 70000 నుండి సుమారు 80000 జీవాలు వస్తుంటాయి. వీటన్నింటినీ వ్యాపారస్తులు కొనుగోలు చేసి వారి ప్రాంతాలకు తీసుకెళుతుంటారు.



# ఉద్దండం బ్రహ్మయ్య విగ్రహ ఆవిష్కరణలో బత్యాల చంగల్ రాయలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలని ఆదివారం టీడీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉద్దండం బ్రహ్మయ్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి వారి కుమారుడు ఉద్దండం సుబ్రహ్మణ్యం ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన ఘాట్ వద్ద నివాళులర్పించి అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని ఉద్దండం బ్రహ్మయ్య చేసిన సేవలను కొనియాడి అలాగే ఆయనతో ఉన్న మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ చొప్పా గంగిరెడ్డి, శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మోదుగుల పెంచలయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సుధాకర్, క్షత్రియ సంఘం రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ పారా సుబ్బా నాయుడు, జనసేన పార్టీ నాయకులు అధికారి కృష్ణ, గుల్జార్ భాష, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యద్దల విజయసాగర్, కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ పూల భాస్కర్, సురేష్ రాజు, యల్లారెడ్డి ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, బ్రహ్మయ్య బంధుమిత్రులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.




# క్యూలైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హోసూరుతో మిట్స్ ఎంఓయూ



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)లోని ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్‌లో గల క్యూలైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకున్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థుల పారిశ్రామిక శిక్షణ ,ఇంటర్న్‌షిప్‌లు,పారిశ్రామిక సందర్శనలు,అతిథి ఉపన్యాసాలు, సహకార ప్రాజెక్టులు పరిశోధన కార్యకలాపాలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారిక భాగస్వామ్యాన్ని ఏర్పరుస్తుందని ఆయన అన్నారు.ఈ సహకారం విద్యారంగం మరియు పరిశ్రమల మధ్య అంతరాన్నితగ్గించడానికి,విద్యార్థులఆచరణాత్మక అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడానికిఅభివృద్ధిచెందుతున్నసాంకేతికతలలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంద న్నారు.ఈ ఒప్పందంపై సంతకం చేసే కార్యక్రమంలో క్యూలైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అరుణ్ అగ్రహారా,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ దీపాంకర్ రాయ్ మరియు ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ ఎ.వి.పవన్ కుమార్,డాక్టర్ అరుళ్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా మరియు వాస్తవ ప్రపంచ వాతావరణాలలో రాణించడానికి విద్యార్థులను సిద్ధం చేయడంలో ఇటువంటి సహకారాలు కీలక పాత్ర పోషిస్తాయని,క్యూలైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం విద్యార్థులకు ఆచరణాత్మక శిక్షణ,పారిశ్రామిక అనుభవం మరియు పరిశ్రమ నిపుణుల నుండి సాంకేతిక మార్గదర్శకత్వం కోసం అవకాశాలను అందిస్తుందని ఆయన అన్నారు.పారిశ్రామిక శిక్షణ మరియు సందర్శనల ద్వారా అనుభవపూర్వక అభ్యాసాన్ని మెరుగుపరచడం, క్యూలైన్ సొల్యూషన్స్ నుండి నిపుణులచే నిపుణుల చర్చలు మరియు సాంకేతిక సెమినార్లు నిర్వహించడం,పారిశ్రామిక మార్గదర్శకత్వంలో విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసాన్ని సులభతరం చేయడం,అధ్యాపకులు పరిశ్రమ నిపుణుల మధ్య ఉమ్మడి పరిశోధన అభివృద్ధి చొరవలను ప్రోత్సహించడం ఇందులో ముఖ్యమైనవి ఆయన అన్నారు.పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడానికి మరియు వృత్తిపరమైన విజయానికి అవసరమైన నైపుణ్యాలను పొందేందుకు విద్యార్థులకు ఒక వేదికను అందించడానికి మిట్స్ నిరంతర ప్రయత్నాల్లో ఈ అవగాహన ఒప్పందంపై సంతకం ఒక ముఖ్యమైన మైలురాయిని ఆయన అన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండ

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి

– ఆదివారం ఒక్కోరోజే బాధితులకు రూ.కోటి చెక్కులు పంపిణీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించని వ్యాధుల చికిత్స కొరకు ఖర్చు పెట్టే స్థోమత లేని అర్హులైన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేయించి పేదలను ఆదుకోవడం లో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బాంధవుడుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేరు గడించాడు.మదనపల్లె నియోజకవర్గంలో పెద్దఎత్తున నిధులు మంజూరు చేయించారు.ఆదివారం మదనపల్లె టౌన్,రూరల్ మండలంలోమంజూరుఅయిన ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి అందించారు. రూ.కోటి చెక్కులు స్వయంగా అందించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాను నియోజకవర్గ ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు.సిఎం సహాయ నిధి ఆపద్బాధవుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అంటూ లబ్ధిదారులు కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు కొండంత అండన్నారు. మదనపల్లి నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో సీఎం సహాయనిధిని అందించినట్లు ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబుపాలనదేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి,బొమ్మిశెట్టి పురుషోత్తం,రాటకొండ శ్రీనివాసులు,నవీన్ చౌదరి,రామిశెట్టి కృష్ణ (కమలామ్రి),బెల్లె రెడ్డి ప్రసాద్,బండి పవన్ కుమార్,డి.రమేష్ రెడ్డి,బాలమాలి శేఖర్ ,వేమయ్య,సురేష్,రాజ్ కుమార్,మంజునాథ్ పెద్దఎత్తునకూటమి నాయకులు పాల్గొన్నారు.



# మదనపల్లె ఉర్దూ ఉపాధ్యాయుడికి విశిష్ట గౌరవం

– జాతీయ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి డివిజన్ నిమ్మనపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న టి.అబ్దుల్ నాదిర్షా వలి జాతీయ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. స్వామీ ఉర్దూ శిక్షక్ కర్మచారి సంఘ్ నేతృత్వంలో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారానికి ఉపాధ్యాయులను ఎంపిక చేస్తారు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు సంబంధించి వంద మంది ఉపాధ్యాయులను ఎంపిక చేస్తే అందులో మదనపల్లెకి చెందిన అబ్దుల్ నాదిర్షా వలి అవకాశం దక్కించుకోవడం విశేషం.ఈ నెల 26న ఢిల్లీలోని గాలిబ్ అకాడమీలో జరిగే 'ది నేషనల్ ఉర్దూ టీచర్ అవార్డు' పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఈ అవార్డును అందుకోనున్నారు.ఈ సందర్భంగా ఆదివారం అబ్దుల్ నాదిర్షా వలి మాట్లాడుతూజాతీయ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో పనిచేసి విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని వెల్లడించారు.అదేవిధంగా జాతీయ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన అబ్దుల్ నాదిర్షా వలినిపలువురుఉపాధ్యాయులు,పట్టణ ప్రముఖులు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# దీపావళి పర్వదిం వేళ ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలి

– కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారాలి – ఆర్టీసీ 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ఆకాంక్ష

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ ప్రజల జీవితాలలో కొత్తకాంతులు తీసుకురావాలని,కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారాలని ఏపీఎస్ఆర్టీసీ మదనపల్లె 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్‌వలి (షోఅప్‌శీనా) ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయనమాట్లాడుతూభారతదేశం సర్వమత సమ్మేళనమని, పర్వదినాలు మన సంస్కృతి,సాంప్రదాయలకు నిదర్శనమన్నారు. పండుగలను అన్ని మతాలవారు కలిసికట్టుగా జరుపుకొని మతసా మరస్యాన్ని చాటిచెప్పడం మన దేశ గొప్పతనమన్నారు.కూటమి పాలనలో రాష్ట్రం అద్భుత ప్రగతిని సాధిస్తోందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏపీ,రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండి పల్లిరాంప్రసాద్‌రెడ్డిసారథ్యంలో అన్నమయ్య జిల్లా,ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలోపయనించాలనికోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసిపంటలు బాగా పండాలని తద్వారా రైతు కుటుంబాలు



ఆనందంగాఉండాలన్నారు.అదేవిధంగానియోజకవర్గం లోని ప్రజలకు, కార్మికులకు,ఆర్టీసీ డ్రైవర్లు,కండక్టర్లు,డిపో గ్యారేజీ కార్మికులు, 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు,టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వర్తించని స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర

– గ్రామపంచాయతీలపై ప్రత్యేక దృష్టి పెడుతున్న ప్రభుత్వాలు – ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు




**చిట్వేలి మేజర్ న్యూస్** : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుంటే పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న తీరుపై విమర్శలు ఉన్నాయి. అది ఎక్కడో కాదు అన్నమయ్య జిల్లా ,చిట్వేలి, మండలం ఆనుకుని ఉన్న కె ఎస్ అగ్రహారం, అంబేద్కర్ సర్కిల్ దగ్గర జరుగుతున్న తంతు నేటి దినపత్రిక సూర్య లో వచ్చిన కథనాలకు నెల క్రితం కాలవలో పడి ఉన్న చెత్తను సైతం తీశారు. అంతటితో చేతులు దులుపుకున్నారన్న విమర్శలు ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారు నిలదీసే పరిస్థితి ఏర్పడింది. త్రాగునీరు, వీధి దీపాల మాటే పట్టదట అధికారులకు ఏమి అని అడిగినా చేస్తాములే చూస్తాములే అన్న మాట తప్ప చేసేది ఏమీ లేదు చూసేది ఏమీ లేదు అన్న పరిస్థితి అక్కడ ఏర్పడింది. పలుమార్లు కథనాలు వస్తున్నా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అక్కడ నివసిస్తున్న ప్రజలుప్రశ్నిస్తుంటేఆఅధికారులుమాత్రం కథనాలు వస్తూఉంటాయి అవి మామూలే కదా అనే విధంగా అధికారులు మాట్లాడుతున్నారని అక్కడ నివసిస్తున్న ప్రజలు అంటున్నారు. సంవత్సరాలు గడిచిపోతున్నాయి కానీ ఇక్కడ చెత్త పేరుకుపోతుంది. బోరు కనెక్షన్ ఇస్తే త్రాగునీరు సమస్య తీరిపోతుంది ఒక పది వీధి దీపాలు అమర్చి వెలిగిస్తే వీధి దీపాలు వెలుగుతాయి కనీసం వారానికి ఒక్కసారి ఉన్న చెత్తను శుభ్రంగా తీసేస్తే పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటాయని అవన్నీ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు ఆ ప్రాంత ప్రజలను చాలా బాధ పెడుతుందన్న ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. మేకపోతు గంభీరం చూపించే ఆ అధికారి అన్నీ చేసినట్లు చేస్తున్నట్లు మాటలు మాట్లాడుతారు కానీ చేసేదేమీ లేదు దీనిపై ఉన్నత స్థాయి అధికారులు అన్న దృష్టి పెడతారా అనుకుంటే వారు కూడా అక్కడ అధికారికి చెప్పలేక విసిగిపోయారని ఇక ఎవరి మాట వింటాడు అధికారి ఎప్పుడు చేస్తాడు అక్కడి పనులు అన్న మాటకు సమాధానాలు లేకుండా పోయాయి. పన్నులు కట్టే సమయానికి మాత్రం వసూలుకు కచ్చితంగా హాజరవుతారంట రాష్ట్ర ప్రభుత్వం ఆ శాఖ మంత్రి గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతుంటే ఇక్కడ మాత్రంఅవన్నీ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్ప మంటున్నాయి. అంబేద్కర్ సాక్షిగా అక్కడ జరుగుతున్న తంతు ఇదేనని ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారంతా ముక్కకంఠంతో ఖండిస్తున్నారు. మూడు రోడ్ల కుండలి వద్ద ఎటు వెళ్లాలన్న పొద్దు ఊకితే చాలు చిమ్మ చీకటి అమలుకుంటుంది ఇక రాబోయేది వర్షాకాలం దోమల ఉత్పత్తి ఆ మురుగుతున్న చెత్తలో పొద్దు పోతే చాలు దోమలు మనిషిని పిక్కు తింటాయి. గ్రామపంచాయతీ పరిధిలో వనరులు సమకూర్చి పంచాయతీ అభివృద్ధికి ఉపయోగించాలని సూచిస్తున్న ప్రభుత్వాలకు ఈ అధికారులు ఏమి సమాధానం చెప్తారో వేచి చూద్దాం.



# పోలీసులకు తలనొప్పిగా మారిన టపాసుల దుకాణాలు



**చిట్వేలి మేజన్‌న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగామూడు రోజులపాటు టపాసుల దుకాణాలు అమ్ముకునేందుకు అనుమతులు ఇచ్చిన విషయం అందరికీ తెలిసినదే టపాసులు అమ్ముకునేందుకు 10 దుకాణాలకు అనుమతులు పొందారు. ఆదివారం,దుకాణాలుపెట్టుకొని వ్యాపారం చేసుకోవలసిన వారు కస్టమర్ల కోసం నానాపాట్లు పడుతున్న దుకాణదారులకు కస్టమర్లకు చుక్కలు కనపడ్డాయి. అక్కడున్న దుకాణాలలో కొన్ని దుకాణదారుల్లో ఒకరికొకరు కోటికి పోయి చిలికి చిలికివానగాలిగామారింది. ప్రశాంతంగా వ్యాపారంచేసుకోవలసిన తరుణంలో వ్యాపారం చేసుకునే విధానంపై గొడవలు పడ్డారు. ఈ నేపథ్యంలో సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సైనవీన్‌బాబు,సిబ్బంది మధ్యాహ్నం నుండి రాత్రి 7 గంటల వరకు టపాసుల అంగళ్ళ వద్ద ఎటువంటి గొడవలు జరగకుండా చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎక్కడే కానీ కనపడని అగ్నిమాపక సిబ్బంది. ముఖ్యంగా టపాసుల దుకాణాల వద్ద ఉండవలసిన అగ్నిమాపక సిబ్బందిఅక్కడ కనపడలేదు. అన్నితమై గొడవలను అరికట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్న ఉద్దేశంతో పోలీసులు అన్ని గట్టి ఏర్పాటు చేశారు. కొందరుబయట గోడౌన్లలో ఉంచుకున్న పటాకులు బయట అమ్ముతున్నారన్న పుకార్లు షికార్లు కాగా వాటిని అరికట్టే దిశగా కూడా పోలీసులు పరుగులు తీశారు. ఎట్టకేలకు ప్రశాంతమైన వాతావరణంలో ఇటువంటి గొడవలు లేకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. పటాకులకు కొనుగోలుకు వచ్చే ప్రజలు కూడా ఆ బురదలో వెళ్లలేక నానా ఇబ్బందులు పడ్డారు. నంబర్లు చెబుతూ కస్టమర్లను పిలుచుకొని వ్యాపారం చేసే పరిస్థితి దుకాణదారుల ఏర్పడింది. నిబంధనల ప్రకారం దుకాణాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండవలసిన పరికరాలను దగ్గరుండి పోలీసులు ఏర్పాటు చేశారు.

# బోలా శంకర్ సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక నరసరావుపేట లో నివసిస్తున్న గంధం చిన్నక్కకు ఆదివారం అనంతరాజంపేట గ్రామ పంచాయతీ తూర్పుపల్లి వాస్తవ్యులు దేసు కృష్ణారెడ్డి జన్మదినోత్సవ పురస్కరించుకొని బోళా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మందల నాగేంద్ర ఆధ్వర్యంలో బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ గంధం చిన్నక్క గత ఏడు సంవత్సరాలు క్రిందట ప్రమాదంలో భర్త కోల్పోయి నిరాశ్రయులైన ఆమె కు పూట గడవడమే కష్టంగా ఉన్న తరుణంలో కూలికి పోతే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న స్థితిని గమనించి బోలాశంకర్ సేవాసమితి ఆధ్వర్యంలో నిరాసేన పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న విషయాన్ని గుర్తించిన స్థానికులు మల్లెల మణి మన దృష్టికి తీసుకురావడం ఈ విషయాన్ని కృష్ణారెడ్డికి తెలపడం అన్న జన్మదిన సందర్భంగా నేను కచ్చితంగా మన సేవా సమితి ద్వారా సహాయ సహకార అందిస్తానని చెప్పడం వెంటనే ఆదివారం నాడు ఆ నిరాశ్రయులైన మహిళకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నందుకు ఆ పరమశివుని ఆశీస్సులు కృష్ణారెడ్డి పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఎవరైనా మన మండల పరిధిలో సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పిస్తే మన సేవా సమితి ద్వారా చేయడానికి వీలు కల్పిస్తున్నామని పత్రికా ముఖంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని సహకరించినప్రతిఒక్కసభ్యునికిపేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో బోలాశంకర్ సేవా సమితి సభ్యులు చెన్నం శెట్టి రమేష్, ఉత్తరాది శివకుమార్, పోలశెట్టి రాజేశ్వరమ్మ,, వాసా బాబు, కొప్పాల శంకరయ్య, పెనుకొండ సుబ్బరాయుడు, కొర్లకుంట శంకర, బైసాని కిరణ్, శేఖర్, సందాని, కిన్నెర శివ, వెంకటకృష్ణ మరియు స్థానికులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి పెద్దిరెడ్డితోపాటు వివాహానికి హాజరైన నిస్సార్ అహ్మద్

మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ : పట్టణంలోని బైపాస్ రోడ్డు,పిపిఆర్ కళ్యాణ మండపం మరియు ఎన్విఆర్ కళ్యాణ మండపం నందు మేదర సంఘం నాయకులు తాలే సుబ్రహ్మణ్యం కుమార్తె వివాహానికి మాజీమంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ మాజీ మంత్రి పెద్దిరెడ్డికి ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆయనతోపాటు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఇందులో భాగంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి వైసిపి నాయకులు,కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.అదేవిధంగా నిస్సార్ అహమద్ పనితీరును ప్రశంసించారు.ఇప్పటి నుండి అందరూ సమన్వ యంతో పనిచేసి వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని,అదేవిధంగా త్వరలో జరగబోవు స్థానిక సంస్థలు ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేసి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు.నాయకులు,కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని ఆయన భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో జన్నే శేషాచలపతి నాయుడు,జింకావెంకటాచలపతి,శీలంరమేష్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు పెద్దఎత్తున వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీలేరులో రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుమానాస్పద మృతి



**పీలేరు మేజర్‌న్యూస్** : పీలేరుపట్టణంలోఆదివారం ఉద యం ఒక వ్యక్తి అనుమానా స్పదంగా మృతి చెందడం స్థాని కంగా కల కలం రేపింది. వివరాల ప్రకారం, సుండు పల్లి మండలం గంగన్నగారి పల్లె (గొల్లపల్లి)కు చెందిన శ్రీని వాసులు నాయుడు (55) పీలేరు టౌనులో మదనపల్లి రోడ్డులోని హైస్కూల్ సమీపంలో నివాసం ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఏజెంట్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవారు. ఈరోజు ఉదయం సుమారు ఐదు గంటల ప్రాంతంలో ఎర్రం రెడ్డి గుట్ట ప్రాంతంలో నివసించే షేక్ రజియా ఇంటి ముందు ఆయన ఆకస్మాత్తుగా కుప్పకూలి పడిపోవడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే రజియా మరియు అక్కడి ప్రజలు ఆయనను ఒక ప్రైవేట్ వాహనంలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పీలేరు పోలీసులు ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనం తరం పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు మరియు బంధువులు మృతిపై అనుమానం వ్యక్తం చేస్తుండగా, కొందరు ఆయనకు కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు తెలిపారు. పోలీసులు అనుమానాస్పద మృతి కోణంలో విచారణ ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రి మోర్గ్‌కు తరలించారు. సంఘటనపై పీలేరు పట్టణంలో చర్చ జరుగుతోంది.

### బైక్ ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి గాయాలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం ప్రధాన రహదారిలో శనివారం రాత్రి జరిగిన బైక్ ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి గాయపడ్డారు. హుటాహుటిన స్థానికులు పోలీసులకు సమాచారం అందివ్వడంతో 108 వాహనంలో హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం ఆయన కడప రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందు తున్నారు. ఎవరైనా బాధితుడి వివరాలు తెలిసినవారు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్సై మహేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పీలేరు అగ్నిమాపక శాఖ పరిధిలో 36 బాణాసంచా విక్రయ దుకాణాలు

అధికారి భాస్కర్ రెడ్డి వెల్లడి

**పీలేరు మేజర్‌న్యూస్** : దీపావళి పండుగను పురస్కరించుకొని పీలేరు అగ్నిమాపక శాఖ పరిధిలో 36బాణాసంచా విక్రయ దుకాణాలు ఉన్నాయని దుకాణదారులువాటిని అమ్ముకో నుటకు ప్రభుత్వపరంగా అనుమతులు ఉన్నాయని అధికారి భాస్కర్ రెడ్డి శనివారం తెలిపారు. పీలేరు మార్కెట్ కమిటీ ఆవరణం లో 20 దుకాణాలు, కలకడలో 6 దుకాణాలు, కె.వి పల్లి లో 4 దుకాణాలు , కలికిరిలో ఆరు దుకాణాలు ఉన్నాయని విక్రయదారులు ప్రమాదాలనివారణపైదుకాణానికిమరొకదుకాణానికిమధ్య మూడు అడుగుల దూరం ఉండాలని దుకాణం ముందర నీటితో నింపిన డ్రమ్ములు ఉంచాలని, ధూమపానం నిషేధం పాటించాలని ఆయన తెలిపారు. బాణసంచా వస్తువులు కొనుగోలుదారులు కొనుగోలు చేసి ఇండ్లలో చల్లని ప్రదేశాలలో ఉంచాలని చిన్నపిల్లలు వాటిని కాల్చేటప్పుడు పొడుగాటి అగరవత్తిని ఉపయో గించాలని చూడాలని తల్లిదండ్రులు దగ్గరుండి టపాకాయలు కాల్పించాలని , నూలు దుస్తులు ధరించాలని సూచించినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు.

## దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలి




– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆకాంక్ష

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : ప్రజలంతా ఆనందోత్సాహాలతో దీపావళిని జరుపుకోవాలని,ప్రతి ఇంట్లో దీపావళి కొత్త కాంతులు తీసుకురావాలని మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆకాంక్షించారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు,ఉద్యోగస్తులకు,కార్మికులకు,శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి సమయంలో ప్రజలందరూ తగుజాగ్రత్తలు తీసుకొని ఆనందంగా పండుగ జరుపు కోవాలని,బాణాసంచా పేల్చే సమయంలో పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరి జీవితాలలో అంధకారాన్ని పోగొట్టి వెలుగులో జీవించేలా ముందడుగు వేయాలన్నారు.దీపావళి పండుగకు ముందు రాష్ట్రానికి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రజలకు దీపావళి టపాకాయల మెరుపు వెలుగులాంటి కబురు చెబుతా డనుకుంటే పేలని చిచ్చుబుడ్డిలా తుస్సుమనిపించాడని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పాడిన ఏడాదిన్నరలో నాలుగుసార్లు ఏపీకి వచ్చిన ప్రధానమంత్రి ప్రత్యేక హెూదా,ప్రత్యేక ప్యాకేజీ,అంశాలపై ఏమాత్రం హామీ ఇవ్వలేదని, ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రాయచోటి మదనపల్లె బెంగుళూరు రైల్వేలైన్ పైన ఎలాంటి ప్రకటన చేయలేదని విమర్శించారు.కావున కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎలాగైనా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఏపీకి ప్రత్యేక హెూదా తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్** : కడప నగరంలోని సిఎన్ కళ్యాణ మండపం మరోసారి ఓ శుభకార్యానికి వేదికైంది. ఒంటిమిట్ట మండలం నుంచి వెలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ కుమార్తె సయ్యద్ యాస్మిన్ వివాహం, షేక్ జావిద్‌తో ఆదివారం నాడు ఎంతో భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ కళ్యాణ్ ఉత్సవానికి పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మిత్రులు, బంధువులు హాజరై నూతన జంటకు ఆశీర్వచనాలు అందించారు ఈ వేడుకకు ముఖ్య అతిథిగారాజంపేట ఎమ్మెల్యేఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరై, వధూవరులను సన్నివేశంగా ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి శుభకార్యాల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకం. ఈ జంట జీవితాంతం ఆనందంగా, ఆరోగ్యంగాఉండాలనికోరుకుంటున్నాను," అని తెలిపారు. అనంతరం, మైనార్టీ నాయకుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ గారు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ వేడుకలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిననాయకులు,ముస్లిం మతపెద్దలు, సామాజిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెళ్లి మంటపం సంప్రదాయ ముస్లిం రీతిలో అలంకరించబడింది. అతిథులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందు, హర్షాతిరేకాన్ని కలిగించింది. వివాహ వేదిక ప్రేమ, ఐక్యత, సామాజిక విలువలకు ప్రతిబింబంగా నిలిచింది ఇటువంటికుటుంబసంఘటనల్లోనాయకులు,ప్రజాప్రతినిధుల చొరవ, సామా జిక సమైక్యతకు మార్గం చూపుతుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## మార్కెట్ యార్డ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

– ఏఎంసి చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ పిలుపు

**మదనపల్లె,మేజర్ న్యూస్** : టమోటా మార్కెట్ యార్డును పరిశుభ్రంగా ఉంచుదామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ పేర్కొన్నారు.శనివారం ఏఎంసి కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా శివరామ్ రాయల్ మాట్లాడుతూ టమోటా మార్కెట్ యార్డ్ నందు నెలలో ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెట్లను పెంచటం ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు ఉపయోగిం చడం వలన కాలుష్యాన్నితగ్గించవచ్చునని,అప్పుడే కాలుష్య రహితఏపీగామార్చవచ్చునన్నారు.అలాగే సోలారు ను ఉపయోగించి విద్యుత్తును ఆదా చేసుకోవాల న్నారు.అదేవిధంగా మదనపల్లె ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియ జేస్తూ,దీపావళి పండుగ గతంలో ఇంటిని పరిశుభ్రం చేసి ఇంటి ముందు మట్టి ప్రమిదలతో దీపాలు పెట్టి పూజ చేసి దీపావళి పండుగ జరుపుకొనే వారని,కానీ ప్రస్తుతం టపాసులు సాంప్రదాయం అయిపోయిం దన్నారు.చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దలు వరకు అందరూ టపాసులు కాల్చి కాలుష్యాన్ని పెంచి వాతావరణాన్ని కాలుష్యంగా మార్చేస్తున్నారని,ఇలా కాకుండా మట్టి ప్రమిదలతో దీపాలు పెట్టి దీపావళి పండుగ జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జగదీష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రోణూరు బాబు,మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికుల శ్రేయస్సుకు అంకితభావంతో పనిచేస్తున్నాం

– ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి స్పష్టం – మదనపల్లె నుండి బెంగళూరుకు అదనపు సర్వీసులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : ప్రయాణికుల శ్రేయస్సుకుఅధికప్రాధాన్యతనిస్తున్నామని ఏపీఎస్ ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌర వాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మదనపల్లె నుండి ఎక్కువమంది సాఫ్ట్వేర్ ఉద్యోగులు,అక్కడ స్థిరపడిన వారు,అనేక అవసరాల నిమిత్తం బెంగళూరుకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువయిందన్నారు.దీంతో చాలామంది ప్రైవేట్ బస్సులు,మరియు క్యాబులను ఆశ్రయించి ఇబ్బంది పడుతున్నారన్నారు.వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం రెగ్యులరుగా ఐదు సర్వీసులు నడుస్తున్నాయని వాటికి అదనంగా శని,ఆదివారాల్లో మదనపల్లె నుండి బెంగళూరుకు నాలుగు అదనపు సర్వీసులు, మదనపల్లె టూ వయా బి.కొత్తకోట–బెంగళూరుకు ఒక సర్వీసు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక మీదట రద్దీని బట్టి అదనపు సర్వీసులు పెంచుతామని,ఈ సదావకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా సలహాల మేరకు ప్రయాణికుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఇందుకు వన్ డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి సహకారం మరువలేనిదన్నారు.ముమ్ముందు ఆర్టీసీని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.





## టపాసుల దుకాణాలు తనిఖీ చేసిన ఎస్సై

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ సమీపంలో టపాసులు విక్రయించే కేంద్రాలు, గోడౌన్లను అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మదనపల్లి డిఎస్పి మహేంద్ర సూచనలతో సీఐ వెంకటేశులు మరియు ఎస్సై నరసింహుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్స్ పొందిన ప్రదేశాల్లోనే టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయాలని, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గోడౌన్లు ఉండరాదని సూచించారు.షాపుల వద్ద ఫైర్ ఎక్విప్‌మెంట్స్, ఇసుక బకెట్లు, నీటి బారెళ్లు తప్పనిసరిగా ఉంచాలని ఆదేశించారు. అధిక ధరలకు అమ్మిన, భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణకు ప్రతీక దీపావళి

**-దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ దుష్ట శిక్షణకు, శిష్ఠ రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.నరకాసురుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణ సత్యభామలను ఆశ్రయించగా, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుల వారు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసురుని వధించి లోకానికి వెలుగులు నింపారన్నారు. నరకాసురుని అంతమొందించిన చతుర్థశిని నరకచతుర్దశి గా సంతోషంగా ప్రజలు జరుపుకుంటారన్నారు. జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయానికి ప్రతిరూపం దీపావళి అని అన్నారు. జగత్తును జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళిగా దీపావళి నిలుస్తోందన్నారు. ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఇది అని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని, అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞాన దీప్తులు వెలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ గడికోట శ్రీకాంత్ రెడ్డి హృదయపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## క్షత్రియుల సంక్షేమానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా

**-రాజంపేటలో క్షత్రియ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ సర్వ సభ్య సమావేశం**



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట సాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ (సీబీఎస్ఈ)నందు రాయలసీమ క్షత్రియ వికాస్ సమితి రాజంపేట అధ్యక్షులు కొండూరు శరత కుమార్ రాజు ఆధ్వర్యములో ఆదివారం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సమావేశంనకు ఫెడరేషన్ చైర్మన్, సి.హెచ్. వెంకటపతీరాజు (పెద్దబాబు) అధ్యక్షులుగా వహించారు. సెక్రటరీ సత్యనారాయణరాజు, ట్రెజరర్ కె. వి. సుబ్బరాజు వైస్ ప్రెసిడెంట్ శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్ షిప్స్, మెడికల్ క్యాంప్స్, వృద్దులకు పెన్షన్స్, ఆటలు పోటీలు వివిధ రకాల కార్యక్రమం లో ముందుండి క్షత్రియుల కమ్యూనిటీ సహాయ సహ కారలు అందిస్తా మన్నారు, ఆడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ యూఎస్ఏ, ఫౌండర్వా చైర్మన్ భూపతిరాజు పండేటి వారు ఆంధ్ర ప్రదేశ్ నందు 44 గ్రామాలు దత్తత తీసుకొని సేవా కార్యక్రమా లు ప్రారంభించారు, అదేవిధంగా క్షత్రియ ఫెడరేషన్ వైజాగ్ వారు కూడా కొన్ని గ్రామాలు దత్తత తీసుకొని మన క్షత్రియ కమ్యూనిటీ కీ సేవలు అందించాలని శూసించారు. ఫెడరేషన్ చైర్మన్ పెద్ద బాబు మాట్లాడుతూ దాతలు సహకారంతో ఫెడరేషన్‌కి నిధులు సమాకూర్చి మరిన్ని సామాజిక కార్యక్రమాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంతట అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సమావేశం లో రాయలసీమ క్షత్రియ వికాస్ సమితి, అధ్యక్షులు చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, కార్యదర్శి కోనేటిరవిరాజు, కోశాధికారి కొండూరు సుబ్బరామరాజు ముందుండి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరి ఇంచార్జి, రాజంపేట పార్టీ ఇంచార్జి జగన్ మోహన్ రాజు, బీజేపీ పార్టీ ఆంధ్రప్రదేశ్ మహిళా మోర్ష అధ్యక్షులు నిశిదా రాజు, మాజీ ఎంపీపీ అనసూయమ్మ లను ఘనంగా సన్మానించదమైనది. అద్వాయిజర్ మెంబర్స్ జగన్నదా రాజు, ఉష, నీలిమ, శిరీష, రామకృష్ణమరాజు, డాక్టర్ కె. ఎస్. వర్మ, నిశాంత్ వర్మ, సీతారామతాజు, కె వి సుబ్బరాజు సూర్యనారాయణరాజు,మరియు



వికాస్ సమితి రాజంపేట మెంబర్స్ విశ్వనాథరాజు, అంజన్ రాజు, సుబ్బరాజు, శివరామరాజు, మోహన్ రాజు, జయకృష్ణమ రాజు, ప్రభాకర్, శాన్వి ఇంటర్నేషనల్భ స్కూల్, చైర్మన్ భరత్ కుమార్ రాజు మరియు ఇతరత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడే దీపావళి రోజు లక్ష్మీపూజకు ప్రత్యేకం

**-భారతీయ సాంస్కృతిక వారసత్వ చిహ్నాం**



**వీరబల్లి, మేజర్ న్యూస్:** మన దీపావళి దీనికి అనేక కథనాలు మనకు కనిపిస్తాయి. ప్రధానంగా నరకాసురుడిని వధించిన రోజుగా... దీపావళిని యుగయుగాలుగా జరుపుకొంటున్న పండుగ దీపావళి. భారతీయ సనాతన ధర్మం దీపారాధనకు విశిష్ట స్థానం ఇచ్చింది. దీపావళి నాడు లక్ష్మీ పూజ నిర్వహించాలని విష్ణు, మార్కండేయ పురాణాలు ప్రత్యేకంగా చెప్పాయి. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజును దీపావళిగా కూడా పేర్కొంటారు. దీపావళి నాటి సాయంత్రం ఇంటి ముంగిట కల్లాపు చల్లి ముగ్గులు పెట్టాలి. తులసికోట దగ్గర అలంకారాలు చేయాలి. అష్టైశ్వర్యాలు అనుగ్రహించే లక్ష్మీదేవితోపాటు గణపతిని కూడా అర్చించాలి. ప్రమిదల్లో దీపాలు వెలిగించాలి. షడ్రుచులతో కూడిన వంటకాలను నివేదించాలి. ధూప, దీప నైవేదనలు పూర్తయిన తరువాత... ప్రమిదలను ఇంటి ముంగిట అలంకరించాలి. తులసికోట దగ్గర, ప్రతి గుమ్మానికి ఇరువైపులా దీపాలు పెట్టాలి. అలా దీపజ్యోతులతో ప్రకాశవంతమైన ఇంటికి మహాలక్ష్మి వచ్చి కొలువై ఉంటుందంటారు. దీపదర్శనం సకల పాపాలను పోగొడుతుంది. హృదయం అనే ప్రమిదలో భక్తి అనే తైలాన్ని నింపి, విశ్వాసం అనే వత్తిని ప్రేమ అనే అగ్నితో జ్వలింపజేసేదే దీపం. కళ్ళలో కనిపించే వెలుగు దాని కాంతి, జ్ఞానం అనే జ్యోతి. దీపకాంతులు విరజిమ్మే ఇంట్లో లక్ష్మీదేవి నివసిస్తుందనీ, నిత్యం ఉభయ సంధ్యల్లో దీపాలు వెలిగే ఇంట సిరిసంపదలు, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని శాస్త్రవచనం. దీపావళి వేడుకలు ప్రాచీన కాలం నుంచి జరుగుతున్నాయి. పురాణాల్లో, ఇతిహాసాల్లో దీని ప్రస్తావన ఉంది. శ్రీ ఆదిశంకరాచార్యులు షణ్మత స్థాపన చేసినప్పుడు... పంచాయతన పూజా విధానంలో స్కంధునికి ప్రతీకగా... దీపారాధన ఏర్పాటు చేశారు. ఏ శుభ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా దీపారాధన చేయడం ఆచారం. దీపం అగ్నికి సంకేతం. సత్కార్యాన్ని అడ్డుకోవడానికి వచ్చిన దుష్టశక్తులను దహించేయాలన్నది దానిలోని అంతరార్థం. సృష్టి, స్థితి, లయలకు దీపంతో సంబంధం ఉంది. దీపంలో కనిపించే నీలం, తెలుపు, ఎరుపు రంగులు త్రిమూర్తులకు ప్రతీకలంటారు. అదే విధంగా, విద్య, శక్తి, ఐశ్వర్యాలను ప్రసాదించే సరస్వతి, దుర్గ, మహాలక్ష్మి ఆ దీపకాంతిలో కొలువై ఉంటారని పూర్వులు చెప్పారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల వారు తమతమ ఆనవాయితీల ప్రకారం ఈ పండుగను నిర్వహించుకుంటున్నారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో అయిదు రోజుల పాటు... ధనత్రయోదశి (లక్ష్మీ పూజ), నరకచతుర్దశి (నరక సంహారం), దీపావళి (నరకాసుర సంహారానికి ఆనందం ప్రకటించడం) పితృదేవతలను స్మరిస్తూ, భూలోకానికి వచ్చిన వారు తిరిగి ఊర్ధ్వలోకాలకు వెళ్ళే మార్గం సూచిస్తున్నట్టు దివిటీలు చూపించడం ఆశ్వయుజ మాసం చివరిలో వస్తాయి. కార్తిక మాసం ప్రారంభం రోజును... అంటే 'బలి పాడ్యమి గా పరిగణిస్తారు. ఆ రోజున గోవర్ధన పూజలు జరుగుతాయి. విదియనాడు సోదరి ఇంట సోదరుడు విందు (భగినీ హస్తభోజనం) ఆరగించి, దీవెనలు, కానుకలు ఇస్తాడు. ఇది రక్షాబంధనను పోలి ఉంటుంది. దక్షిణ భారతదేశంలో... నరక చతుర్దశి, దీపావళిగా... రెండు రోజుల పండుగగా దీన్ని నిర్వహిస్తారు. బెంగాల్ ప్రాంతంలో కాళీ పూజలు, తమిళనాడులో ప్రత్యేకంగా పితృ పూజలు చేస్తారు. దీపావళి ముందురోజే ఇంట్లో అందరూ తైలంతో అభ్యంగన స్నానం చెయ్యాలి. తైలంలో లక్ష్మి, జలంలో గంగ సూక్ష్మరూపంలో ఉంటారని శాస్త్రాలు చెప్పాయి. అలాగే దీపావళి రోజున కూడా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయాలి. ఆ రెండు రోజులూ ఉదయాన్నే ఇష్ట దైవాలను పూజించాలి. దీపాలను వెలిగించి, పూజామందిరం దగ్గర, ఇంటి ముందు, తులసికోట దగ్గర ఉంచాలి. ఇకపోతే దీపావళికి కొత్తగా వ్యాపారాల లెక్కలను ప్రారంభించడం కూడా ఆనవాయితీ. అందుకే పూజలు చేసిన మరుసటి రోజు వ్యాపారులు తమ వ్యాపారలకు సెలవు ఇస్తారు.

## ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం : ఏపీ ఎన్జీవోస్

రాజంపేట మేజర్ న్యూస్: దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ మరియు ఏపీ జేఏసీ నాయకులు ఆదివారం రాజంపేట పట్టణంలోని ఏపీ ఎన్జీవోస్ కార్యాలయంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రితో మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన, హుందాతన చర్చలు ూ దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం ూ సంతోషదాయకమని వారు పేర్కొన్నారు.చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని 50,000 నుండి 1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను 2 లక్షల నుండి 5 లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ (ఈహెచ్ఎస్ ) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం ూ ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలు, ఎన్‌జీవో హోమ్‌లను గతంలో మాదిరిగానే ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం, అలాగే చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడం కూడా హర్షణీయమని తెలిపారు. అలాగే దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ అధ్యక్షులు విద్యాసాగర్ , ప్రధాన కార్యదర్శి శ్రీ డి.వి. రమణ ఉద్యోగ సంఘాల తరపున అభినందనలు తెలిపారు. పిఆర్సి కమిటీ ఏర్పాటు విషయంలోనూ, 57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది




ఉద్యోగులను ఓపిఎస్ (ఓ పి ఎస్) పద్ధతిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడాన్ని కూడా జేఏసీ హర్షించింది. మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్స్, గురుకుల పాఠశాలలో ప్రభుత్వ రంగ సంస్థల వయోపరిమితి 60 నుంచి 62 పెంచడం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత మరియు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం, మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం శ్రీ విద్యాసాగర్, శ్రీ రమణల నాయకత్వంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మరియు ఏపీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి, వైజాగ్ శాఖ మంత్రి సత్య కుమార్ కి, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి, చీఫ్ సెక్రటరీ శ్రీ కే. విజయానంద్ కి, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ఏపీ ఎన్జీవోస్ మరియు ఏపీ జేఏసీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఏపీ ఎన్జీవో తాలూకా అడహాక్ కమిటీ కన్వీనర్ఎం వరదయ్య ట్రెజరర్ శ్రీనివాసరాజు సభ్యులు ఎన్ హరిప్రసాద్ బాబు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ శేషం రాజు టి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అపర సిద్దేశ్వరుడు తాళ్లపాక ఉద్దండం బ్రహ్మయ్య

ఉద్దండం బ్రహ్మయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన చమర్తి



**రాజంపేట,మేజర్‌న్యూస్** : తాళ్లపాక ఉద్దండం బ్రహ్మయ్య మొదటి సంవత్సర వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఘన నివాళులు అర్పించారు. అనంతరంఆయన మాట్లాడుతూ ఉద్దండం బ్రహ్మయ్యమనమధ్యలేకపోవడం చాలా బాధాకరం కానీ అప్పట్లో తాళ్లపాక గ్రామ సర్పంచిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే కాక ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్ట డం జరిగినదన్నారు. అంతేకాకుండా అన్న మాచార్యులుఆరాధ్యదైవమైనవిఙ్ణేశ్వర స్వామివారిని తొలి పూజతో మేల్కొల్పి శేష జీవితమంతా ఆయన సేవలో మునిగితేలుతూ అపరసిద్దే శ్వరుడుగా ఉద్దండం బ్రహ్మయ్య మంచి పేరు తెచ్చుకున్నారని రాజంపేటఅసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జవ్వాజి అదృష్ట దీపుడు, నరేంద్ర, జవ్వాజి మోహనరావు,సుదర్శన్,సుబ్రహ్మణ్యం, కొత్తపలి ్లరమణయ్య,జవ్వాజి ఆదినారాయణ, గీతాం జలి విద్యాసంస్థల అధినేత రమణ, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు దొంతం శివ, సతీష్ రాజు,ఒంటిమిట్టజడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, రాజంపేట మండల టిడిపి నూతన అధ్యక్షుడు మేడి కొండరవి నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నంద లూరు క్లస్టర్ఇంచార్జ్ పసుపులేటిప్రవీణ్,బొబ్బిలి రాయుడు, తేజాలఆనంద్, మహేశ్వర రాజు, మన్నూరు డిసిసి బ్యాంక్ప్రెసిడెంట్మల్లగూరిసుబ్రహ్మణ్యం నాయు డు, సురేంద్ర నాయుడు, నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ సిద్ధిక్, గ్రామస్తులు పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దీపావళి పండుగను సందడి వాతావరణంలో జరుపుకోవాలి

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపు



**మదనపల్లె రూరల్ ,మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగను ప్రజలు సందడి వాతావరణంలో జరుపుకోవాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన కుమారుడు పసుపులేటి శశి కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే ఈ దీపావళి పండగ ప్రజలందరి జీవితాలల్లో సరికొత్త కాంతులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య, సురక్షితంగా ఈ వెలుగుల పండగను జరుపుకోవాలని కోరుకున్నారు. హిందువులకు ఎంతో ముఖ్యమైన, పవిత్రమైన ఈ దీపావళిని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా కురవంక గ్రామ పంచాయతీ ప్రజలు,అధికారులు,సిబ్బంది,యువకులు,విద్యార్థులకు సర్పంచ్ పసుపులేటి చలపతి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




# రెడ్డి కేశవకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో తనదైన పాత్ర పోషిస్తున్న 33వ వార్డు టిడిపిసీనియర్‌నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామద్రి) తనయుడు యువ నాయకులు రామిశెట్టి రెడ్డి కేశవను ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశంసించారు. ఆదివారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రెడ్డి కేశవ పాల్గొన్నారు. ఇందులో భాగంగా 33వ వార్డులో చేపడుతున్న పార్టీ కార్యక్రమా లను,సభ్యత్వ నమోదుల అంశాలతోపాటు ప్రతినెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ,ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు,ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. రామిశెట్టి కృష్ణ ఆయన తనయుడు రామిశెట్టి రెడ్డి కేశవలు పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. భవిష్యత్తులోనూ మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండి పవన్ కుమార్, మెతాని వేమయ్య,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

